బడులు తెరిచే లోపు పనులు పూర్తి కావాలి

పాఠశాలలో వెలుగులను పరిశీలిస్తున్న కలెక్టర్

పాల్వంచ రూరల్, జూన్ 3: ఈ నెల 12న బడులు తెరుచుకునేలోపే అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులన్నీ పూర్తి కావాలని, నూతన హంగులతో విద్యార్థులకు స్వాగతం పలకాలని అధికారులను కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఆదేశించారు. మండలంలోని కేశవాపురం, తోగ్గూడెంలోని ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి పనులను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేశాపురం పాఠశాలలో కొన్ని పనులు పూర్తి కాకపోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరికొన్ని పనులపై అసంతృప్తి వెలిబుచ్చారు. తరగతి గదుల్లో నాలుగు చొప్పున ట్యూబ్‌లైట్లు ఉండాలన్నారు. పాఠశాలలకు ప్రహరీలను నిర్మించాలన్నారు. తహసీల్దార్ వివేక్, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, డీఈవో వెంకటేశ్వరాచారి, ఎంఈవో శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

టీటీ క్రీడాకారిణికి కలెక్టర్ అభినందన

అమృతవర్షిణిని అభినందిస్తున్న కలెక్టర్

కొత్తగూడెం టౌన్, జూన్ 3: టేబుల్ టెన్నిస్(టీటీ) క్రీడాకారిణి పి.అమృతవర్షిణిని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అభినందించారు. ఇటీవల జరిగిన యూనివర్సిటీ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో, రాష్ట్ర టెన్నిస్ అసోసియేషన్ నిర్వహించిన చాంపియన్‌షిప్ పోటీల్లో అమృతవర్షిణి సత్తా చాటింది. త్వరలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. కొత్తగూడెం త్రీ ఇంక్లైన్‌కు చెందిన ఈమె, అశ్వారావుపేట లోని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ కాలేజీలో బీఎస్సీ మూడో సంవత్సరం చదువుతున్నది. ఆమెను సోమవారం కలెక్టర్ తన చాంబర్‌లో అభినందించారు. డీవైఎస్‌వో పరంధామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణపై అవగాహన

మాట్లాడుతున్న పీవో బొల్లం వెంకటేశ్వర్లు

ఇల్లెందు రూరల్, జూన్ 3: బొగ్గు గనుల్లో ప్రమాదాల నివారణపై ఉద్యోగులకు సింగరేణి జేకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు సోమవారం అవగాహన కల్పించారు. గత కొన్నేళ్లుగా జూన్ నెలలోనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. విధుల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. మేనేజర్ పూర్ణచందర్, ఇంజినీర్ శ్రీనివాస్, పర్సనల్ ఆఫీసర్ సుధాకర్, నాయకులు బొల్లెద్దు శ్రీను, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎండీని కలిసిన టీఆర్‌వీకేఎస్ నాయకులు

పాల్వంచ, జూన్ 3: విద్యుత్ ఉద్యోగులు, ఆర్టిజన్ల సమస్యలపై టీజీ జెన్కో, టీజీ ట్రాన్స్‌కో సీఎండీ రిజ్వాని, డైరెక్టర్ అజయ్‌ను టీఆర్‌వీకేఎస్ నాయకులు సోమవారం కలిసి వినతిపత్రం అందించారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కేవీ జాన్సన్, కోడూరి ప్రకాష్, రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్, జెన్కో కార్యదర్శి చారుగుండ్ల రమేష్, బి.శ్రీనివాస్, కరెంట్‌రావు, అక్బర్, నవీన్ వర్మ పాల్గొన్నారు.

సీఎండీకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

BUSINESS OFFER

★ఇన్సూరెన్స్ రంగంలో గొప్ప బిజినెస్ అవకాశం మీరు ఖమ్మం, కొత్తగూడెం వారా ? మీరు నిరుద్యోగులా / గృహిణి / రిటైర్డ్‌ఎంప్లాయ్ / వ్యాపార / రియల్‌ఎస్టేట్ / చిట్ / పోస్టల్ ఏజెంట్స్ / డాక్టర్ / చార్టెడ్ అకౌంటెంట్ / టాక్స్ కన్సల్టెంట్ / బ్యూటిషియన్ ఎవరైనా, ఎటువంటి పెట్టుబడి లేకుండా బిజినెస్ చేయాలని ఆసక్తికలిగి లీడర్ / ఏజెంట్ & పార్టనర్‌గా ఎదగాలని అనుకుంటే ఈ అవకాశం మీ కొరకే. సంప్ర : 7780662996
NTKMM-

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327729-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రావతరణ వేడుకలు

పాల్వంచ : మొక్క నాటి నీళ్లు పోస్తున్న కేటీపీఎస్ సీఈ

మణుగూరు టౌన్: రోగులకు పండ్లు, రొట్టెలు అందజేస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

పినపాక: రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దమ్మపేట : రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

కొత్తగూడెం సింగరేణి : నృత్యం చేస్తున్న దృశ్యం

పినపాక, జూన్ 3: తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను బీఆర్ఎస్ నాయకులు సోమవారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో పినపాక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ముక్కు వెంకటేశ్వరరెడ్డి, కొండేరు రాము, సత్తిబాబు, వెంకటరెడ్డి, జహంగీర్, నాసర్‌రెడ్డి, బుచ్చిబాబు, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మణుగూరు టౌన్, జూన్ 3: స్థానిక పీవీ కాలనీలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో నాయకులు వేడుకలు నిర్వహించారు. ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. నాగెల్లి వెంకట్, మచ్చ సమ్మక్క, ఇజ్రాయిల్, ఏడుకొండలు, వినయ్‌కుమార్, రేవన్, వెంకట్ నాగేశ్వరరావు, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేటీపీఎస్‌లో తెలంగాణ హరితోత్సవం

పాల్వంచ, జూన్ 3: అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పాల్వంచలోని కేటీపీఎస్ 5,6 దశల ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ హరితోత్సవాన్ని సీఈ ప్రభాకర్‌రావు నిర్వహించారు. పాల్వంచలో టీఎస్ జెన్కోకు చెందిన ఐదెకరాల డంపింగ్ యార్డులో సుమారు 200 మొక్కలను సీఈ, ఇతర ఉన్నతాధికారులు, అధికారులు కలిసి నాటారు. ఎస్ఈలు వెంకటేశ్వర్లు, జీవీ ధర్మారావు, పి.కృష్ణ, బి.మోక్షవీర్, ఇన్‌చార్జ్ డీవైసీసీఏ జార్జి, ఈఈ సుధాకర్, ఏఈ వెంకటేష్, ఇతర అధికారులు శ్రీనివాసబాబు, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో 'తెలంగాణ' సంబురాలు

కొత్తగూడెం సింగరేణి, జూన్ 3: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి జరిగాయి. జబర్దస్త్ ఫేమ్ రాంప్రసాద్, శాంతి స్వరూప్ స్కిట్‌లు అందరినీ కడుపుబ్బా నవ్వించాయి. సినీ గాయని మాళవిక తన గాత్రంతో అందరినీ మంత్రముగ్ధులను చేశారు. ఈటీవీ ఢీ డ్యాన్స్ షో ఫేమ్ రాజు బృందం చేసిన స్టెప్పులతో తన్మయత్వంతో పాదం కలిపారు.

రోగులకు పండ్లు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే

దమ్మపేట, జూన్ 3 : తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా దమ్మపేట పీహెచ్‌సీలో సోమవారం మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం దమ్మపేటలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కష్టాలు ప్రారంభం అయ్యాయన్నారు. ప్రజల పక్షాన ఉండి వారి సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేశ్, రావుల శ్రీనివాసరావు, ఉయ్యాల చినవెంకటేశ్వరరావు, పాకనాటి శ్రీనివాసరావు, గాజుబోయిన ఏసు, బుడే పాల్గొన్నారు.

కురిసిన వాన.. చల్లబడ్డ వాతావరణం

చర్ల : పిడుగుపాటుకు మృతిచెందిన పశువులు

ఇల్లెందు రూరల్ : కూలిన ఇంటి వద్ద బాధితులు

చండ్రుగొండ : కాలిపోయిన స్విచ్‌బోర్డు

చర్ల, జూన్ 3: మండలంలో ఆదివారం రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. పలు చోట్ల చెట్లు, కరెంటు స్తంభాలు విరిగిపడ్డాయి. పిడుగుపాటుకు పశువులు మృతిచెందాయి. స్థానిక అంబేద్కర్ నగర్‌లో వంకాయల లక్ష్మణరావు ఇంటి సమీపంలో తాటిచెట్టుపై పిడుగుపడింది. కందిపాడులో ఆదివాసీ నూపా జోగయ్యకు చెందిన రెండు ఆవులు, ఒక ఎద్దు పిడుగుపాటుకు మృతిచెందాయి. గోమ్ముగూడెం పంచాయతీ కొత్తగట్ల గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పై కరెంట్‌స్తంభం విరిగిపడి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. గంపెనగూడెం సమీపంలో పెద్దవృక్షం నేల కొరిగింది.

వర్షానికి కూలిన ఇండ్లు

ఇల్లెందు రూరల్, జూన్ 3: ఆది, సోమవారాల్లో గాలి దుమారంతో కూడిన కురిసిన వర్షానికి మండలంలోని బోయితండా గ్రామంలో బానోత్ అశోక్, బానోత్ నరేష్, బానోత్ వెంకటేష్ రేకుల ఇండ్లు కూలిపోయాయి. గూడు కోల్పోయిన తమను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

గృహోపకరణాలు ధ్వంసం

చండ్రుగొండ, జూన్ 3 : మండలంలోని రేపల్లెవాడలో సోమవారం తెల్లవారుఝామున పిడుగుపడి గ్రామానికి చెందిన గోతం గంగయ్యకు చెందిన గేదె మృత్యువాత పడింది. దాని విలువ సుమారు రూ.20వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపాడు. అలాగే గ్రామానికి చెందిన 15మంది ఇండ్లలో విద్యుత్ గృహోపకరణాలు, మీటర్లు కాలిపోయాయి. బాధిత కుటుంబాలను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అశ్వారావుపేటలో..

అశ్వారావుపేట, జూన్ 3: ఒక్కసారిగా హైఓల్టేజ్ రావడంతో గృహోపకరణాలు దగ్ధమైన ఘటన సోమవారం తెల్లవారుజామున పట్టణంలోని నందమూరినగర్ కాలనీలో చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తెల్లవారుజామున హైలోడ్‌తో వెళ్తున్న లారీ విద్యుత్ వైర్లను తాకడంతో ఇండ్లలోని టీవీ, ఫ్రిజ్, విద్యుత్ లైట్లు కాలిపోయాయని కాలనీ వాసులు తెలిపారు. అంతేకాక పది రోజులుగా అర్ధరాత్రి సమయంలో ట్రాన్స్‌ఫార్మర్ ఓవర్ లోడ్ సమస్యతో ట్రిప్ అవుతున్నదని, దీంతో కాలనీలోని యువకులు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కాపలాగా ఉండి ట్రిప్ అయిన వెంటనే ఆన్‌చేసుకోవడం జరుగుతున్నదని వాపోతున్నారు. విద్యుత్ సమస్యను సంబంధిత అధికారులు పరిష్కరించాలని కోరారు.

చర్ల : ట్రాన్స్‌ఫార్మర్‌పై పడిన కరెంట్ పోల్

సమాచార హక్కు చట్టానికి తూట్లు

ఆ శాఖ కమిషనర్, సంచాలకుల నోటీసులను లెక్క చేయని వైనం

ఉన్నతాధికారుల ఆదేశాలను లెక్క చేయని గిరిజన సంక్షేమ శాఖాధికారులు

భద్రాచలం, జూన్ 3: సమాచార హక్కు చట్టానికి వసతి గృహ సంక్షేమ శాఖ అధికారులు తూట్లు పొడుస్తున్నారని, సమాచార శాఖ కమిషనర్, సంచాలకులు ఇచ్చిన నోటీసులను సైతం గిరిజన సంక్షేమ శాఖాధికారులు లెక్క చేయడం లేదని తెలంగాణ మాదిగ జేఏసీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్, సమాచార హక్కు చట్టం కార్యకర్త కిన్నెర ప్రవీణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతేడాది 31 మే 2023లో తాను సమాచార హక్కు చట్టం ద్వారా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, కళాశాల, పాఠశాల స్థాయి వసతి గృహాలకు చెందిన స్టాక్ అండ్ ఇష్యూస్ రిజిస్టర్, ట్రెజరీలో సమర్పించి వంటి డైట్ ఛార్జి బిల్లులు, 2020మార్చి నెలకు సంబంధించిన పూర్తి స్థాయి సమాచారం కావాలని అడిగానన్నారు. అదే విధంగా 2014 నుంచి 2019వరకు మెనూలో భాగంగా మటన్ నెలకు ఎన్నిసార్లు పెట్టారు? మటన్ పెట్టినట్లయితే మటన్ స్వచ్ఛతను తెలిపే లైవ్ స్టాక్ ఆఫీసర్ జారీ చేసే ధృవీకరణ పత్రాలతో పాటు అన్ని వసతిగృహాలకు సంబంధించిన డైట్ బిల్ కాపీలు 2013 మార్చి నుంచి 2023 మార్చి వరకు ఇవ్వాలని, 2014 నుంచి 2022వరకు హరితహారంలో నాటిన మొక్కలేన్ని? అందులో ఎన్ని బ్రతికున్నాయి? ఎన్ని చనిపోయాయి? చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు ఏమైనా నాటారా? వాటి వివరాలతో పాటు జియో ట్యాగింగ్‌కు సంబంధించిన వివరాలను సంబంధిత హెచ్‌డబ్ల్యూవో, హెచ్ఎం, ఏటీడీవో, డీడీల స్వీయ ధృవీకరణతో ఇవ్వాలని కోరానని పేర్కొన్నారు. కానీ సంబంధిత శాఖ అధికారులు చట్టానికి తూట్లు పొడుస్తూ సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ మెమో జారీ చేసినప్పటికీ ఎటువంటి ఫలితం లేదన్నారు. అదేవిధంగా సంబంధిత శాఖ కమిషనర్, ఉప సంచాలకుల ఆదేశాలను కూడా బేఖాతర్ చేస్తున్నారని, ఇకనైనా దరఖాస్తుదారునికి సహకరించాలని, సంబంధించిన పూర్తి సమాచారం ఇవ్వాలని ఆ ప్రకటనలో కోరారు.

డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

ములకలపల్లి, జూన్ 3: మండల కేంద్రమైనా ములకలపల్లిలో అసంపూర్తిగా నిలిచిపోయిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లను వెంటనే పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ములకలపల్లిలో సిపిఎం మండల కార్యాలయంలో జరిగిన సిపిఎం మండల కమిటి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. గ్రామాల్లో ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్లను వెంటనే మంజూరి చేయాలన్నారు. ఇండ్ల స్థలాలు లేని వారికి స్థలాలు మంజూరి చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం జ్యోతి, ముదిగొండ రాంబాబు, గౌరి నాగేశ్వరరావు, పొడియం వెంకటేశ్వర్లు, మాలోత్ రావూజ, సోయం వీరస్వామి, వూకంటి రవికుమార్, నిమ్మల మధు, గోపగాని లక్ష్మినరసయ్య, బుగ్గా వెంకటనర్సమ్మ, డిష్ రాంబాబు, కీసరి వెంకట్రావ్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

బెండాలపాడు ఆలయ హుండీలో చోరీ

చండ్రుగొండ, జూన్ 3: ఆలయంలోని హుండీ పగులగొట్టి నగదు చోరీ చేసిన ఘటన సోమవారం మండలంలో వెలుగు చూసింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. బెండాలపాడులోని భక్తాంజనేయస్వామి ఆలయంలో ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి హుండినీ పగులగొట్టి, నగదును ఎత్తుకెళ్లారు. ఆదివారం ఉదయం ఆలయానికి వెళ్లిన భక్తులు గమనించి గ్రామస్తులకు తెలియజేశారు. చోరీపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు చైర్మన్ తెలిపాడు.

అక్రమ మట్టి తోలకాలపై కేసు నమోదు

కరకగూడెం, జూన్ 3: మండల పరిధిలోని మోతే గ్రామ సమీపంలో ఉన్న ఎర్ర చెరువులో అక్రమంగా తరలిస్తున్న మట్టి తవ్వకాలను పోలీసులు సోమవారం అడ్డుకున్నారు. ఎస్ఐ రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. అక్రమంగా మట్టిని తరలిస్తున్నారన్న సమాచారంతో ఎస్ఐ రాజేందర్ సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. ఎటువంటి అనుమతులు, పత్రాలు లేకపోవడంతో 5 ట్రాక్టర్లు, 1 జేసీబీని పోలీస్‌స్టేషన్‌కు తరలించి సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా మట్టి తోలకాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు అన్ని పత్రాలు కలిగి ఉండాలని సూచించారు.

వ్యక్తి ఆత్మహత్య

పాల్వంచ, జూన్ 3 : పాల్వంచ పట్టణంలోని వెంగళరావు కాలనీకి చెందిన నాగప్రసాద్(35) సోమవారం రాత్రి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. నాగప్రసాద్ ఇంటికి వారంరోజులుగా అప్పులవారు వచ్చి గొడవలు చేశారు. అప్పులు తీర్చే మార్గం లేకపోవడంతో ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేసుకొని మృతి చెందాడు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిబంధనలతో పెసా గ్రామసభలు నిర్వహించాలి

భద్రాచలం, జూన్ 3: ఏజెన్సీ ఏరియాలో వివిధ అంశాలపై పెసా గ్రామ సభలను నియమ, నిబంధనలతో నిర్వహించాలని భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం భద్రాచలంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ములుగు జిల్లా వెంకటాపురం మండలం చొక్కాల గ్రామంలో జరిగిన ఇసుక కాంట్రాక్ట్‌కు సంబంధించిన పెసా గ్రామసభ నియమ, నిబంధనలు పాటించకుండా నిర్వహించినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ట్రైబల్ సొసైటిని ఎన్నుకునే విషయంలో ఆ సొసైటీలో గిరిజనేతరులు కూడా ఉన్నట్లు తెలిసిందన్నారు. పెసా గ్రామ సభ నిర్వహణకు సంబంధించి చట్టంలో ఉన్న నియమ నిబంధనలు పాటిస్తూ ఏజన్సీ ప్రాంతంలోని ఐటీడీఏ పరిధిలో పనిచేస్తున్న అధికారులకు సర్క్యూలర్ జారీ చేశామన్నారు. సర్క్యూలర్‌లో పేర్కొన్న విధంగా పెసా గ్రామసభలు నిర్వహించాలని అన్నారు.

భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ

రామయ్యకు కల్యాణం జరిపిస్తున్న అర్చకుడు

భద్రాచలం, జూన్ 3: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.30లక్షలతో తయారు చేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక తొడుగులను ధరింపజేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, తదితర నిత్య పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి శాస్త్రోక్తంగా నిత్య కల్యాణం జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

ఎస్ఎస్‌వోగా శ్రీనివాస్

రామవరం, జూన్ 3: సింగరేణి కొత్తగూడెం ఏరియా సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్(ఎస్ఎస్‌వో)గా శ్రీనివాస్ విధుల్లో చేరారు. ఆయనను ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. తమ సమస్యలను వివరించారు. ఇన్‌స్పెక్టర్ రాజయ్య, జమ్మేదార్ కుమార్, స్పెషల్ పార్టీ సిబ్బంది మోహన్, రాంబాబు, క్లర్క్ మోహన్‌రెడ్డి, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ సూపర్‌వైజర్ ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చేతి పంపులను మరమ్మతు చేయాలి

టేకులపల్లి, జూన్ 3: మండలంలోని టేకులపల్లి, గోలియాతండా పంచాయతీల్లో పనిచేయని చేతి పంపులను మరమ్మతు చేయించాలని అధికారులకు ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు భూక్యా లాలూనాయక్ కోరారు. ఈ పంచాయతీల్లో పనిచేయని చేతి పంపులను ఆయన సోమవారం పరిశీలించారు. నాయకులు మూడ్ హుస్సేన్‌నాయక్, బానోత్ నరేష్, మెహరీ పాల్గొన్నారు.

ఐటీసీ కార్మికుల ధర్నా

బూర్గంపాడు, జూన్ 3: సారపాకలోని ఐటీసీ కర్మాగారం కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం లో సోమవారం ధర్నా చేశారు. యూనియన్ నాయకులు గోనె రామారావు, పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

మసీద్ కమిటీ ఎన్నిక

భద్రాచలం, జూన్ 3: పట్టణంలోని అశోక్‌నగర్ కాలనీలో గల మసీద్ ఏ మహమ్మదీయ ఆహ్లహదీస్‌లో సోమవారం జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అబ్దుల్ ఖయ్యూమ్, కార్యదర్శిగా అబ్దుల్ రహీమ్, కోశాధికారిగా షేక్ ఆసీఫ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ బాధ్యులు అబ్దుల్ ఖుద్దూస్, యాహ్యా ఖాన్, సయ్యద్ ఆసీఫ్, ఇస్మాయిల్, గౌస్ పాషా, సోహేతల్ పాల్గొన్నారు

త్రికూట ఆలయంలో చోరీ

చర్ల, జూన్ 3: చర్లలోని త్రికుట ఆలయంలో ఆదివారం రాత్రి కొందరు గుర్తుతెలియని వ్యక్తులు హూండీలు పగులకొట్టి నగదు ఎత్తుకుపోయారు. సోమవారం ఉదయం ఆలయ అర్చకుడు వచ్చి చూసేసరికి హూండీలు పగులగొట్టి ఉండడాన్ని గమనించి కమిటీ సభ్యులకు తెలిపాడు. కమిటీ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆలయం వద్దకు చేరుకుని పరిశీలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

షటిల్ బ్యాడ్మింటన్‌లో లిఖిత్ విజయకేతనం

బహుమతి అందుకుంటున్న లిఖిత్‌తేజ

పాల్వంచ, జూన్ 3: జిల్లాస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో చిరుతాని లిఖిత్‌తేజ ప్రతిభ ప్రదర్శించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక య్యాడు. ఈ నెల 1,2 తేదీల్లో జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాల్వంచలోని టీఆర్‌సీ ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటీల్లో లిఖిత్ తేజ విజేతగా నిలిచారు. అండర్-15 బాలుర సింగిల్స్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించాడు. అండర్-15 బాలుర డబుల్స్, అండర్-17 బాలుర డబుల్స్ విభాగాల్లోనూ లిఖిత్ తేజ జంట గెలుపొందింది. బహుమతి, సర్టిఫికేట్లను బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇంటూరి రవి ప్రదానం చేశారు. కోచ్ నారందాసు వెంకటేశ్వర్లు తదితరులు అభినందించారు.

గుట్కా విక్రయదారులపై పోలీసుల దాడులు

దమ్మపేట, జూన్ 5: నిషేధిత గుట్కా, పాన్ మసాలా విక్రయ దారులపై ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి తన సిబ్బందితో సోమవారం దాడులు నిర్వహించారు. మండలంలోని మందలపల్లిలో దుకాణాలపై దాడులు చేసి రూ.1.43 లక్షల విలువైన గుట్కా, పాన్ మసాలా ప్యాకెట్లను సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.